# డాక్టర్. సరస్వతి భట్టార్

## తల్లి: శ్రీమతి సత్యవతి

## తండ్రి: శ్రీ సోమంచి వెంకట సుబ్బారావు



డాక్టర్ సరస్వతి భట్టార్ గారు త్వరలో అంటే అక్టోబర్ 23, 2007 న యాభై వసంతాలు పూర్తి చేసుకుంటారు. ఈ యాభై సంవత్సరాల తన జీవన ప్రయాణంలో కొన్ని మధుర స్మృతులు మనతో పంచుకోవాలని అనుకోవటం మనకు ఎంతో సంతోషదాయకం.

**నివాసం:** అమెరికా దేశంలోని వర్జీనియా రాష్ట్రంలోని యార్క్ టౌన్

**వృత్తి, ప్రవృత్తి:**

- వీ.ఏ . మెడికల్ సెంటర్, హాంప్టన్, వర్జీనియా లో జెరియాట్రిక్స్ విభాగానికి అధిపతి.
- ఈస్ట్ వర్జీనియా మెడికల్ స్కూల్, నార్ఫోక్, వర్జీనియా లో క్లినికల్ ఇంటర్నల్ మెడిసిన్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెస్సర్
- 2003లో లీడర్షిప్ వెటరన్స్ అఫైర్స్ ప్రోగ్రాం లో పట్టా పుచ్చుకున్నారు
- యునైటెడ్ స్టేట్స్ వెటరన్స్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ వారు నిర్వహించిన ఎక్జిక్యూటివ్ లీడర్షిప్ ప్రోగ్రాం లోకి దేశం మొత్తమ్మీద 37 గురు ఎంపిక అయితే, అందులో 5 గురు మాత్రమే డాక్టర్లు, వారిలో డాక్టర్ సరస్వతి భట్టార్ గారు ఒక్కరే భారతీయ మహిళ, అందులోనూ మన తెలుగు మహిళ.ఇది మన తెలుగు వారందరూ గర్వించదగ్గ విషయం. అంతటి కష్టమయిన పోటీ పరీక్షలో నెగ్గుకొచ్చి 2007 లో పట్టా పుచ్చుకున్నారు.
- వర్జీనియా లో స్వయంగా ఏర్పరచిన మ్యూజిక్ అండ్  హ్యూమర్ క్లబ్ బాధ్యతలలో నిర్మాణాత్మకంగా పాలుపంచుకోవడం

**విద్య:** ఎం.డి, సి.ఎం.డి (సర్టిఫైడ్ మెడికల్ డైరెక్టర్)

**కుటుంబం:** ఇరవై రెండేళ్ళ వైవాహిక జీవితంలో భర్త శ్రీ విద్యానాథ్ భట్టార్ గారు తనకు ఎంతో స్ఫూర్తిని, సంతోషాన్ని పంచారు అని డాక్టర్ సరస్వతి గారు తెలియచేస్తున్నారు. శ్రీ విద్యానాథ్ భట్టార్ గారు వృత్తిరీత్యా ఇంజినీరు.ఎంతో నెమ్మదయిన వ్యక్తి. వీరికి ఇద్దరు పిల్లలు - పవన్, మనోజ్.

ఇరవై సంవత్సరాల వయస్సు కల పవన్ ఏవియేషన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్నాడు. అమ్మకి ప్రాణస్నేహితుడు లాంటివాడు.  పధ్నాలుగు సంవత్సరాల మనోజ్ అచ్చు అమ్మలాగానే ఉంటాడు. తన "శాంతి మంత్రం" తో ఇంట్లో వారి కోపతాపాలు తగ్గిస్తూ ఉంటాడు.

**పెంపుడు జంతువులు:** స్టార్ బక్, మాగ్గీ అనే పేర్లు కల ఫెరెట్లు. కుటుంబ సభ్యులందరికీ ఎంతో ప్రేమ ఆప్యాయత పంచుతూ ఉంటాయి.

**స్మృతులు:** తల్లి శ్రీమతి సత్యవతి గారు చిన్న వయస్సులోనే పరలోక ప్రాప్తి పొందారు. కానీ ఆవిడ జ్ఞాపకాలు, మధుర స్మృతులు ఎంతో పదిలంగా దాచుకున్నారు డాక్టర్.సరస్వతి గారు. తల్లి దగ్గరనుంచే సంగీతం లోని ఆ, ఆ లు నేర్చుకుని లలిత సంగీతంలో ప్రావీణ్యం సంపాదించారు. సత్యవతిగారు మంచి హాస్య చతురత కలిగిన మనిషి అని, ఆవిడ దగ్గరినుంచి కొంచెం హాస్యం పాలు పుణికి పుచ్చుకున్నాను అని సరస్వతి గారు చెపుతారు. ఇక తండ్రి శ్రీ సోమంచి వెంకట సుబ్బారావుగారు 89 సంవత్సరాల యువకుడు. ఈ వయస్సులో కూడా ఆయన ప్రదర్శించే ఉత్సాహం, ఉల్లాసం అందరినీ ఆశ్చర్య చకితులని చేస్తూ ఉంటాయి.ఆయన వద్ద జీవితానికి సంబంధించిన ఎన్నో మంచి మంచి విషయాలు నేర్చుకున్నాను అని, ఆయనే తనకు మార్గదర్శకుడు అని తెలియచేస్తున్నారు.

**జీవన నిర్దేశకులు**: తండ్రి సుబ్బారావు గారు, భర్త విద్యానాథ్ గారు,జాతిపిత గాంధీ, ఆల్బర్ట్ ఐన్స్టీన్, డాన్ కూపర్, శ్రీమతి శోభా రాజు, వంగూరి చిట్టెన్ రాజు గారు, డాక్టర్ పద్మ.

**అత్యంత ప్రీతిపాత్రమయినది**: సంగీతం, వైద్యం, సమాజానికి ఉపయోగపడే యే నిర్మాణాత్మక పనినయినా ముందుండి నడిపించడం